క్లుప్తంగా

నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పాన్‌గల్: మండలంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వరి కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభిస్తున్నట్లు సింగిల్ విండో సీఈఓ భాస్కర్‌గౌడ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని మల్లాయిపల్లి, చింతకుంట, మాందాపూర్, దావాజిపల్లి, గోప్లాపూర్, పాన్‌గల్‌లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బూత్ కమిటీలతో పార్టీ బలోపేతం

వనపర్తి క్రైం: బూత్ కమిటీలతోనే పార్టీ బలోపేతం అవుతుందని బీజేపీ జిల్లా కార్యదర్శి పరశురాం అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కుమ్మరివీధిలో142వ బూత్ కమిటీ వేశారు. కమిటీలు పటిష్టంగా ఉంటేనే పార్టీ బలోపేతం అవుతుందని, ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభాకర్, రాము, రవి, నరేందర్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



పాన్‌గల్: మండలంలోని చింతకుంటకు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం ఎంపీటీసీ సభ్యురాలు రమాదేవి, బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన హరితకు రూ.36వేలు, జశ్వంత్‌కు రూ.16వేలు, సాహితీకి రూ.10వేల చెక్కులను అందజేశారు. వారు మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి పేద కుటుంబాలకు ఆపద్బాంధులా ఆదుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జయమ్మ, కోటయ్య, రవీందర్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఎల్లస్వామి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఆదివారం 1998–99 ఎస్సెస్సీ బ్యాచ్ స్నేహితులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి రూ.రూ 22 వేల ఆర్థికసాయం చేశారు.

ఘనంగా పుస్తక దినోత్సవం



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రంథాలయంలో ప్రపంచ పుస్తక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్పోకెన్ ఇంగ్లిష్, పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాజేష్, రమేష్, అంజి, రాము, వంశీ, నాగేశ్వర్‌రావు, రాము, బుచ్చయ్య, భరత్ పాల్గొన్నారు.

'నేరుగా రైతుల అకౌంట్‌లోకి డబ్బులు'

గోపాల్‌పేట: రేవల్లి మండలంలోని కేశంపేట, గొల్లపల్లి, శానాయిపల్లి, చీర్కపల్లి, చెన్నారంలో వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఎంపీపీ సేనాపతి, జెడ్పీటీసీ భీమయ్య ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం రైతులను ఎన్నో విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. రైతుల నుంచి ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు చేసి నేరుగా వారి అకౌంట్లలోకి డబ్బులు జమ చేస్తుందని తెలిపారు.

విద్యార్థులకు కరాటే బెల్టుల పరీక్షలు

గోపాల్‌పేట: మండల కేంద్రంలో ఆదివారం పవర్ షోటోకాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్టులు నిర్వహించారు. ఎల్లో విభాగంలో ఆరుగురు, ఆరెంజ్ విభాగంలో నలుగురు, గ్రీన్ బెల్ట్ విభాగంలో ముగ్గురు, బ్లూ, పర్‌పుల్ విభాగంలో ఒక్కొక్కరి చొప్పున బెల్టులను ప్రదానం చేసినట్లు మాస్టర్ సురేందర్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ శేఖర్, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బసవ జయంతి

పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బసవ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సిద్ధం నాగరాజు బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేశారు. అలాగే పట్టణంలో బసవేశ్వరుని విగ్రహం ఏర్పాటు చేయాలని సంఘం సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో జంగం శివయ్య, నాగమల్లయ్య, నరేందర్, ఉమామహేశ్వరం, రాజశేఖర్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



మా శ్రమను గుర్తించండి!

- సెర్ప్ ఉద్యోగులతో సమానంగా జీతాలు పెంచాలని డిమాండ్
- వినతులు సమర్పిస్తూ, నిరసన తెలుపుతున్న ఈజీఎస్ ఉద్యోగులు



మన్నీపురం చెరువులో పూడికతీత పనులను చేయిస్తున్న ఉపాధి ఉద్యోగులు (ఫైల్)

అమరచింత: వారంతా గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులను కొనసాగిస్తూ కూలీలకు పని కల్పిస్తుంటారు. వారికి కూలీ డబ్బులు సకాలంలో అందించే వరకు బాధ్యతతో విధులను నిర్వహిస్తుంటారు. ఈ పథకంలో విధులు నిర్వహిస్తున్న తమను ఉద్యోగులు ప్రభుత్వం ఎప్పుడు గుర్తించి ఆదుకుంటుందోనని ఎదురుచూస్తున్నారు. సెర్ప్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా తమకు మాత్రం గుర్తింపు ఇవ్వలేక పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పే స్కేల్ వర్తింపజేయాలని ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. పథకంలో భాగంగా జిల్లాలో 106 మంది వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఉపాధి హామీ ఉద్యోగులు తమ సమస్యలను తీర్చమంటూ ఎమ్మెల్యేలు, మంత్రుల చుట్టూ వినతిపత్రాలు సమర్పిస్తున్నారు.

గ్రామాభివృద్ధిలో కీలకం..

జాతీయ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు గ్రామాల్లోని అభివృద్ధి పనుల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. రైతుల పొలాలు చదును చేయడం, రహదారులకు ఇరువైపుల ముళ్లపొదలు తొలగించడం, చెరువుల్లో పూడికలు తీయడానికి ఉపాధి హామీ పథకం నిధులు అవసరం. వీటితో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు, పాఠశాల భవనాలకు సైతం ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరు చేస్తుండటంతో క్షేత్ర స్థాయిలో వీటి పనులను పూర్తి చేయడంలో ఉపాధి హామీ ఉద్యోగుల అవసరం ఎంతో ఉంది.

బడ్జెట్ ఆమోదం లేకున్నా..

ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఉద్యోగులకు పేస్కేల్ ప్రకారం వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌తో, ప్రత్యేకంగా నిధులు కేటాయించాల్సిన అవసరం లేదని ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పనుల కోసం ఖర్చు చేసే నిధులలో పదిశాతం వేతనాలకు కేటయించడానికి పూర్తి అవకాశం ఉంది. వేతనాల కోసం ఖర్చు చేయాల్సిన నిధులు ఏటా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.వందల కోట్లు మిగులు బాటు అవుతున్న విషయం ఉన్నతాధికారుల దృష్టిలో ఉందని ఉద్యోగులు అంటున్నారు.

జిల్లాలో ఉద్యోగుల వివరాలు..

ఏపీఓలు 10, సీడీ సీఎల్ఆర్‌సీ ఒకరు, సాంకేతిక సహాయకులు 66, కంప్యూటర్ ఆపరేటర్లు 22, ఈసీలు ఏడుగురు, మొత్తంగా 106 మంది ఉపాధి హామీలో జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వ నిర్ణయమే..

ఈజీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. సెర్ప్ ఉద్యోగులను గుర్తించినట్లు ప్రభుత్వం ఈజీఎస్ ఉద్యోగులుగా గుర్తిస్తుందనే ఆశలో ఉద్యోగులు ఉన్నారు. ప్రభుత్వ నిర్ణయమే ప్రధానంగా ఈజీఎస్ ఉద్యోగులు తమ బాధ్యతలు నిర్వహించాలి.

– నర్సింహులు, డీఆర్‌డీఓ

సమస్యలు పరిష్కరించాలి



ఉపాధిహామి పథకంలో ఏళ్ల తరబడి పనిచేస్తూ ప్రభుత్వానికి మా శ్రమను దారబోస్తున్నాం. ఉపాధి కూలీలకు పనికల్పించడంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అవుతున్నాం. ఉద్యోగులంతా ఒత్తిడిలోనూ రాణిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తూ లక్ష్యాలను చేరుకుంటున్నాం. ప్రభుత్వం పేస్కేల్ అందించి ఆదుకోవాలి.

– సత్యనారాయణ, ఏపీఓ, ఘనపురం

వినతిపత్రాలతో నిరసనలు



ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పేస్కేల్ వర్తింప జేయాలని 15 రోజుల నుంచి వినతిపత్రాలను అందిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నాం. ఇప్పటి వరకు 60 మంది ఎమ్మెల్యేలను కలిసి తమ సమస్యలను విన్నవించాం. మంత్రులు, స్పీకర్‌ను సైతం కలిసి వినతిపత్రాలను అందించాం. వెంటనే పేస్కేల్ వర్తింప చేయాలని ప్రభుత్వానికి కోరుతున్నాం.

– బాలయ్య, ఏపీఓ, ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్

ఈటల దిష్టిబొమ్మ దహనం



పాన్‌గల్‌లో దిష్టబొమ్మను దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

పాన్‌గల్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించే నైతిక హక్కు ఈటలకు లేదన్నారు. రేవంత్‌రెడ్డిపై చేసిన అసత్య ఆరోపణలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. కార్యక్రమంలో వహీద్, రవి, గోపి, రవినాయక్, రాజ్‌కుమార్‌యాదవ్, సుధాకర్‌యాదవ్, గంగాధర్‌నాయుడు, కిరణ్‌కుమార్, వెంకటస్వామి పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు మానండి

అమరచింత: రేవంత్‌రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డికి లభిస్తున్న ఆదరణ చూడలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

గ్రామకంఠం భూమిని కాపాడాలని నిరసన



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

పెబ్బేరు: మండలంలోని గుమ్మడంలో ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో గ్రామ కంఠం భూమిని కాపాడాలని ఆదివారం గ్రామస్తులు అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో 1.11 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధరణి మాయాజలంతో రిజిస్ట్రేషన్ చేసిన వాటిని రద్దు చేయాలన్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని భూమి పంచాయతీకే చెందేలా చూడాలని కోరారు. మహేందర్, వెంకటయ్యానాయుడు, ఆంజనేయులు, మహారాజ్, శాంతయ్య పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం



అవగాహన కల్పిస్తున్న కళాజాతా బృందం

మానవపాడు: మండలంలోని బోరవెల్లిలో ఎస్పీ కె. సృజన ఆదేశాల మేరకు షీ టీమ్, పోలీస్ కళాజాతా బృందం ఆధ్వర్యంలో సైబర్‌నేరాలపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటస్వామి మాట్లాడారు. వాహనదారులు హెల్మెంట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. గుట్కాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తునట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే పోలీస్ షీ టీం నెంబర్‌కు 8712670312 సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో షిటీమ్, కళాబృందం సభ్యులు రాధమ్మ, రాంరెడ్డి, శేషన్న, కృష్ణ, రామాంజనేయులు, దివ్యవాణి సభ్యులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి ఆరాధనోత్సవాలు

మల్దకల్: మండల కేంద్రంలో ఈ నెల 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకు శేషదాసుల 138 ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వంశీయులు ధీరేంద్ర దాసు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి



మాట్లాడుతున్న మిరియం వెంకటేశ్వర్లు

వనపర్తి క్రైం: బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర సభ్యుడు మిరియం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నేటికి సమాజంలో మూఢనమ్మకాలను పెంచుతున్నారని విమర్శించారు. ప్రతి మనిషి భౌతికవాదిగా ఉంటూ భావాలు ఊహాలోకంలో ఉంటున్నాయని, ఆచరణాత్మకంగా ప్రతి మనిషి ఆలోచించాలని వివరించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, మదన్, పరమేశ్వరచారి, గట్టయ్య, రాములు, భీసన్న, బాలస్వామి, మహేష్, మద్దిలేటి తదితరులు ఉన్నారు.

ప్లాస్టిగ్ బ్యాగులు వాడొద్దు

వనపర్తి: నిషేధిత ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని తగ్గించాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోట్లరవి కోరారు. ఆదివారం స్థానిక 28వ వార్డులోని వెంగళరావుకాలనీ ప్రజలకు ప్లాస్టిక్ రహిత చేతిసంచులను పంపిణీ చేశారు. జిల్లాకేంద్రంలోని అన్ని కాలనీల్లో విడతల వారీగా సంచులను పంపిణీ చేస్తామని చెప్పారు.

25న నిరుద్యోగ మార్చ్



అమరచింత: బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 25న నిరుద్యోగ మార్చ్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆత్మకూర్ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్సీలో పేపర్ లీక్ కారణంగా 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాల్గొని టీటీడీ కల్యాణ మండపం నుంచి గడియారం చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించి సభను ఉద్దేశించి మాట్లాడుతారని తెలిపారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అశ్విన్‌కుమార్, శ్రీనివాసులు, ఎల్లన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ ఆడుతూ వీఏఓల నిరసన



ఆత్మకూర్‌లో కబడ్డీ ఆడుతున్న వీఏఓలు

అమరచింత: ప్రభుత్వం ఐకేపీ, వీఏఓల సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం ప్రదర్శించడం తగదని మండల అధ్యక్షురాలు ఇంద్రావతి అన్నారు. ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం వద్ద ఆదివారం నిరవధిక సమ్మెలో కబడ్డీ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం డిమాండ్స్‌ను నెరవేర్చకుండా కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు అందించాలన్నారు. అమరచింత మండల కేంద్రంలో వీఏఓల సమ్మెలో సీఐటీయూ నాయకులు పాల్గొని వారి ఆందోళనకు మద్దతు పలికారు. కార్యక్రమంలో కురుమూర్తి, బాలస్వామి, రవి, పావని, రంగన్న, రంగన్న, రాధా తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి వహీదుద్దీన్‌షా ఖాద్రీ షుత్తారి ఉర్సు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మత పెద్దలు

స్టేషన్ మహబూబ్‌నగర్: మున్సిపాలిటీ పరిధిలోని చిన్నదర్పల్లిలోని హజ్రత్ ఖాజా సయ్యద్ మహ్మద్ వహీదుద్దీన్‌షా ఖాద్రీ షుత్తారి దర్గా 31వ ఉర్సు వేడుకలు ఈనెల 26 నుంచి 28వరకు నిర్వహిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి సూఫీషా మహ్మద్ ముఖ్తారుద్దీన్ అస్లం, ఆలిండియా సున్నీ ఉలేమా మషాయక్‌బోర్డు జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలానా మొహసిన్‌పాష ఖాద్రీ తెలిపారు. దర్గా ఆవరణలో ఆదివారం ఉర్సు వేడుకల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 26వ తేదీన సాయంత్రం మగ్‌రిబ్ నమాజ్ అనంతరం గంధోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంధోత్సవాన్ని ఊరేగింపుగా దర్గా వరకు తీసుకెళ్లి అనంతరం పూలు, చాదర్లు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తామని తెలిపారు. 27వ తేదీన దర్గా ఆవరణలో ధార్మిక సభ ఉంటుందని, పలువురు మతపెద్దలు హాజరై ధార్మిక సందేశాలు ఇస్తారని తెలిపారు. 28వ తేదీన ఖురాన్, హల్కా షరీఫ్ నిర్వహించి ప్రసాద వితరణ చేపడుతామని తెలిపారు. వేడుకల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రాజస్తాన్‌లోని ప్రసిద్ధ అజ్మీర్ షరీఫ్ దర్గాకు చెందిన హజ్రత్ ఖాజా సయ్యద్ గియాస్ ఉద్దీన్, మొయిని చిష్తీ, గుజరాత్‌కు చెందిన సయ్యద్ అహ్మద్ అలీ వారిస్, హజ్రత్ మౌలానా సైపుల్లా, గులాం సందాని హుస్సేని అలీ ఖాద్రీ, రజాక్ నక్షబంది, ఎంఎస్.హుస్సేన్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ సయిాద్ అలీ, మహ్మద్ ఆరిపుద్దీన్ షుత్తారి, ఆసిపుద్దీన్ షుత్తారి, మొయిన్‌మాజిన్ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జడ్చర్ల: పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో 44వ నంబర్ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి 10గంటల సమయంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి(30) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. జాతీయ రహదారిని దాటుతున్న సమయంలో బైక్ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు మండలంలోని యాసాయకుంట తండాకు చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతం



అయిజలో పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

గట్టు: మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలతో పాటు కస్తూర్బాగాంధీ, మానపాడు పాఠశాల పరీక్ష కేందాలలో గురుకులాలో 5 వ తరగతి ప్రవేశ పరీక్షా ప్రశాంతంగా జరిగింది. పరీక్షా కేంద్రాల దగ్గర పోలీస్ బందోబస్తును నిర్వహించారు. రైజింగ్ స్టార్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు రామతులసి, సుబ్బన్నలు గురుకుల పాఠశాల ఎదుట నీటి వసతి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ పవన్‌కుమార్ విద్యార్థులకు నీటిని పోశారు. అనంతరం ఆయన నిర్వాహకులను అభినందించారు.

అయిజ: పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆదివారం గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా కొనసాగింది. మొత్తం 300 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావల్సి ఉండగా 16 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు కేజీబీవీ ఎస్ఓ, ఎగ్జాం చీఫ్ సూపరింటెండెంట్ చెన్నబసమ్మ తెలిపారు.



గట్టులో తాగునీరు అందిస్తున్న ఎస్ఐ

ఉండవెల్లి: మండలంలోని అలంపూర్ చౌరస్తాలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన 5 వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 350 మంది విద్యార్థులకు 320 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బంది, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పొలం పనుల్లో రైతులు బిజీ



ఖిల్లాఘనపురంలో ట్రాక్టర్ సాయంతో గొర్రుతోలుతున్న రైతు



మల్కిమియాన్‌పల్లి శివారులో ఎరువు చల్లుతున్న రైతు



అప్పారెడ్డిపల్లిలో దుక్కిదున్నుతున్న రైతు

ఖిల్లాఘనపురం: మండలంలో శనివారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున వర్షం కురిసింది. దుక్కిదున్నడానికి అవసరమైన మేరకు వర్షం కురవడంతో పాటుగా కుర్తిని కార్తి సమీపించడంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా మారిపోయారు. పొలాల్లోని చెత్త అంటించడం, ట్రాక్టర్, గొర్రు సాయంతో చెత్తను ఒడ్డుకు చేర్చడం, ఎరువు చల్లడం, దుక్కి దున్నడం ఇలా రైతుల కుటుంబంలోని చిన్నాపెద్దా వ్యవసాయ పనుల్లో మునిగిపోయారు. దుక్కి దున్ని సిద్ధం చేసుకుంటే రోహిణి కార్తిలో వానలు కురిస్తే విత్తుకోవడానికి వీలవుతుందని రైతులు చెబుతున్నారు.